తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్ | మహబూబాబాద్

గురువారం 04 జూలై 2025

పేజీలు : 08




# అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు జారీ చేయాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



**మంచిర్యాల ప్రతినిధి, జులై 3 (జనంసాక్షి) :** రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల లబ్ధిదారులకు రేషన్ కార్డులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తుల ప్రక్రియ, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే రేషన్కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ రకాల ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని, పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని, లబ్ధిదారులు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. నిర్మాణ స్థాయికి అనుగుణంగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని, బేస్మెంట్ స్థాయి వరకు పూర్తి అయిన బిల్లులు సంబంధిత లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో నివాసాలకు అందుతున్న మిషన్ భగీరథ నీటి సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించాలని, వాటర్ ట్యాంకు్లు, మోటార్లు, పైప్లైన్ల లీకేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించి నీటి సరఫరాను పునఃరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్ సదానందం, మండల పంచాయతీ అధికారి సతీష్రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# రాజ్యాంగం రద్దుకు ఆర్ఎస్ఎస్, బిజెపి కుట్రలు

- బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై పెరిగిన దాడులు
- జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు.
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

**ఏటూరునాగారం, జులై 03(జనంసాక్షి) :** భారత రాజ్యాంగంలో సోషలిజం సెక్యులరిజం పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయ వసలే వ్యాఖ్యానించడం దేశ ప్రజలందరినీ అవమానించినట్లేనని రాజ్యాంగం రద్దుకు ఆర్ఎస్ఎస్ బిజెపి కుట్రలు చేస్తున్నాయని నేటితరం ఐక్యంగా బిజెపి విధానాలను ప్రతిఘటించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. గురువారం ఏటూరునాగారం ఎస్ఎల్ఎన్ గార్డెన్ లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ములుగు జిల్లా స్థాయి విస్తృత సమావేశం అంబాల మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులపై క్రూర దౌర్జన్యాలు, దాడులు పెరిగిపోతున్నాయని ఈ అమానవీయ సంఘటనలతో దేశం సిగ్గుతో తలదించుకుంటుందన్నారు. ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాలో ఇద్దరు దళిత యువకులు ఆవు దూడలను తీసుకెళ్తుండగా గోరక్షక దళాల ముసుగులో ఆర్ఎస్ఎస్ మతోన్మాద గుండాలు అమానవీయ చర్యలకు ఒడిగట్టారని అన్నారు. అరగుండు కొట్టించి బలవంతంగా మురుగునీటిలో ముంచి మోకాళ్లపై ఊరిలో మిగతా 2లో..




# కబ్జా భూములని నిరూపిస్తే ప్రజలకు పంచుతా

**నస్పూర్ (జనంసాక్షి):** గుడి మాన్యం భూములను కబ్జా చేసామని ఆరోపిస్తున్న బీర్ఎస్ పార్టీ నాయకులు కబ్జా భూములని నిరూపిస్తే ఆ భూములను ప్రజలకు పంచుతామని కాంగ్రెస్ నాయకుడు ధరని మధు గురువారం నస్పూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అన్నారు.వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుడు బేర సత్యనారాయణ ఆయన ఒక బొగ్గు దొంగ, కబ్జా కోరని మరచిపోయి తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు

బేర సత్యనారాయణ వైఖరి ఉందన్నారు. దమ్ముంటే బిఆర్ఎస్ నాయకులు బహిరంగంగా వచ్చి ఎలాంటి భూ కబ్జాలకు పాలుపడలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. తప్పుడు ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్ల సంపత్ రెడ్డి, తోట శ్రీనివాస్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న సీతక్క అనుచరులు

- ములుగు నియోజకవర్గ ఇన్చార్జీ బడే నాగజ్యోతి






**ఏటూరునాగారం, జులై 03(జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇండ్లుఎంపికలో అన్యాయాన్ని ప్రశ్నిస్తూ నిజమైన అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వాలని సోషల్ మీడియాలో ప్రశ్నించిన సోదరుడు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన చుక్కా రమేష్ ని కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు సమాచారం అందించి వారి ద్వారా అతనిని బెదిరించి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న తర్వాత తదుపరి మా నాయకుడు వచ్చాక నీ సంగతి చెప్తామని బెదిరించడంతో మనస్థాపానికి భయానికి గురి అయిన చుక్కా రమేష్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జ్ బడే నాగజ్యోతి చల్వాయి గ్రామానికి మృతుని కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్న క్రమంలో ఏటూరునాగారం లో పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడం జరిగింది. అరెస్టును ఖండిస్తూ నాగజ్యోతి మాట్లాడుతూ, ఇది ముమ్మాటికి ప్రభుత్వం చేసిన హత్య అర్హులకు పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రశ్నిస్తున్న ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతిక దాడులు చేయడం ఆత్మహత్య చేసుకునే విధంగా మానసికంగా భయభ్రాంతులకు గురిచేయడం ములుగు జిల్లాలో పరిపాటిగా మారిందని అన్నారు.

ఇప్పటికైనా ప్రశ్నిస్తున్న వారిపై ఇలా భౌతికదాడులు వారిని బెదిరించి మానసికంగా ఇబ్బంది పెట్టి చంపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ కటినమైన చర్యలు తీసుకోవాలని దీనికి పూర్తి బాధ్యత జిల్లా మంత్రి సీతక్క బాధ్యత వహిస్తూ పార్టీ నాయకులను పార్టీ నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రధాన ప్రతిపక్షంగా ఎవరైతే ప్రాణాలను కోల్పోయిన దాడులకు గురి అవుతున్న వారికి అండగా బిఆర్ఎస్ అండగా ఉంటుందని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను దయచేసి యువకులు మరియు ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వాళ్లు చేసిన అన్యాలను ప్రశ్నించండి కానీ ఇలా ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఏదైనా ఉంటే బ్రతికి ఉండి సాధించుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని ఆ కుటుంబానికి తీరని లోటు దయచేసి జిల్లా కలెక్టర్ ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్ శాఖ వారు రమేష్ యొక్క కాల్ డాటా ను మరియు వాట్సాప్ చాటింగ్ అలాగే సాయంత్రం పూట వచ్చిన వారిని గుర్తించి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి నిందితులు ఎంతటి వారైనా ఏ స్థాయిలో ఉన్న శిక్షించాలని అలాగే వాళ్ళ వెనక ఉండి నడిపిస్తున్న నాయకులపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మరణించిన బాధిత కుటుంబానికి పక్క ఇల్లు, తో పాటుగా 25 లక్షల రూపాయలు నష్టపరిహారం మిగతా 2లో..

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయం

- ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో నిరుపేదల కలల సాకారం చేస్తున్నాం
- లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వెంటనే చేపట్టాలి
- అధికారులు లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణాలలో పూర్తి సహకారం అందించాలి



**జనగామ ప్రతినిధి, 3(జనంసాక్షి):** గురువారం జిల్లా కేంద్రంలోని సాయి రామ్ ఫంక్షన్ హాల్ ల్లో ఆర్డీఓ ఆధ్వర్యంలో జరిగిన జనగామ నియోజక వర్గస్థాయి సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్ (స్థానిక సంస్థలు), రోహిత్ సింగ్ (రెవెన్యూ), లతో కలిసి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని జనగామ మున్సిపాలిటీ, జనగామ, బచ్చన్నపేట, నర్మెట్ట, తరిగొప్పుల మండలాలలో అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు 816 మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో నిరుపేదల కలల సాకారం చేస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో భూ భారతి సదస్సులు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కారం చేస్తున్నా మన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టబోతున్నామని, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టి నిరుపేదలను ఆదుకున్నామన్నారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, 500 రూ.లకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం వంటి ప్రభుత్వ పథకాలను నిరంతరంగా కొనసాగిస్తున్నారు. వ్యవసాయం పండుగలా చేపట్టేందుకు రైతన్నకు పెద్ద పీట వేశామన్నారు. రైతులు పండించిన ధాన్యంకు మద్దతు ధర కల్పించి కొనుగోలు చేసామన్నారు. నిరుపేదలు ధనికులు లాగా సన్నబియ్యంతో కడుపు నిండా భోజనం చేయాలని, సన్నాలు పండించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. సన్నాలు పండించే రైతులను ప్రోత్సహించేందుకు 500 రూ.లు బోనస్‌గా ఇచ్చామన్నారు. రైతులకు రుణమాఫీతో పాటు రైతు భరోసా పథకం అమలు చేశామన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకుంటే అధికారులు, ప్రజాప్రతినిధులుతో స్వయంగా ఇంటికి వచ్చి ప్రారంబిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఐ. సభ్యులు అభి గౌడ్, ఆర్డీఓ గోపిరామ్, మాత్రు నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటే శ్వర్లు, జనగామ నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులు పాల్గొన్నారు.

# తప్పుడు వార్తలు ప్రచురిస్తే సహించం

- కన్నాయిగూడెం కాంగ్రెస్ నాయకులు





**కన్నాయిగూడెం 3 (జనంసాక్షి):** రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క మీద , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మీద తప్పుడు ప్రచారాలు చేస్తున్న ప్రముఖ పత్రిక , కొన్ని టీవీ చానల్స్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం.కొన్ని పత్రికాలను అడ్డు పెట్టుకొని బి ఆర్ ఎస్. పార్టీ ఇష్టమచ్చినట్టు వార్తలు రాస్తే చేస్తూ ఊరుకోం.ప్రతిక్షణం కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు పైడాకుల అశోక్ ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి కానీ ,నాయకుల గురించి తప్పుడు ప్రచారం చేస్తున్న పత్రిక పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. కన్నాయిగూడెం మండల కేంద్రము నందు నాయకులతో కలసి మీడియా సమావేశం ఏర్పాటు చేయగా మండల అధ్యక్షులు ఎండి. అప్సర్ పాషా మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు హాజరై మాట్లాడుతూ గత రెండు రోజులుగా ప్రముఖ పేపర్ లో కొన్ని టీవీ ఛానల్ లో మంత్రి సీతక్క మీద ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ మీద పని కట్టుకుని తప్పుడు ప్రచారాలు ,నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఆనందం పొందుతున్నారని అన్నారు గతంలో ములుగు నియోజకవర్గం లో ఎన్నడు లేని విధంగా అభివృధి జరుగుతుంటే ఓర్వలేక ఎక్కడ పడితే అక్కడ తప్పుడు ఆరోపణలు చేయడం మంచిది కాదని , గత మూడు రోజులుగా బిఆర్ ఎస్ సొంత పత్రిక అయిన నమస్తే తెలంగాణ పత్రికలో ప్రచురిస్తున్న తప్పుడు వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉండే మా నాయకుడు అశోక్ మీద అనే నాగన్న పేరుతో ఇష్టం వచ్చిన రీతిలో వార్తలు రాసిన నమస్తే తెలంగాణ పత్రిక యాజమాన్యం తక్షణమే మా మంత్రీ సీతక్క ,జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక ఆదివాసి ముద్దుబిడ్డ అయిన సీతక్క మంత్రీ అయినందుకు ఓర్చుకోలేక తప్పుడు రాజకీయాలు చేస్తూ పూట గడుపుతున్నారు అని ఎద్దేవా చేశారు. మీరు ఎన్ని కుట్రలు చేసిన రానున్న స్థానిక ఎన్నికలలో విజయం కాంగ్రెస్ పార్టీ దే అవుతుందని కొనియాడారు.గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి , స్థానిక జెడ్పీటీసీ , జెడ్పీ చైర్మన్ కానీ ఒకసారి సందర్శించారా సీతక్క మంత్రి అయిన కూడ మన ఇంటి ఆడపడుచు లాగ ఏ ఇంటికి ఆపద వచ్చిన నేనున్న అని భరోసా ఇచ్చే నాయకురాలు సీతక్క. ప్రజా సమస్యలు ప్రభుత్వానికి సూచన చేసే విధంగా ఉండాలి తప్ప , ప్రజానాయకులపైన దృష్ప్రచారం చేస్తూ రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా నాయకులు అను బంధ సంఘాల అధ్యక్షులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# 4 కోడ్‌లు వద్దు,44 కార్మిక చట్టాలను అమలు చేయాలి

- జులై 9న దేశ వ్యాప్త సమ్మె ను విజయవంతం చేయండి
- వామపక్ష పార్టీల పిలుపు

**మంచిర్యాల ప్రతినిధి జూలై 3 (జనంసాక్షి):** కార్మిక చట్టాలను రద్దు చేయడం అంటే ప్రభుత్వం కార్పొరేట్ అధిపతులకు అనుకూలం చేసినట్లే అని సహజ సంపదలను కార్పొరేట్లకు కట్టపెట్టడానికే అని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడానికి 44 కార్మిక చట్టాల రద్దు చేయడానికి ప్రయత్నిస్తుందని వామపక్ష పార్టీలు విమర్శించాయి.గురువారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో వామపక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ సిపిఐ యం జిల్లా కార్యదర్శి సంకే రవి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి లాల్ కుమార్,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి దేవరాజు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్‌శక్తులను సుస్థిరం చేసేందుకు 4కోడ్‌లను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించా రు.44 కార్మిక చట్టాల ను రద్దుచేసి 4 కోడ్‌లను అమలు చేయడం అంటే కార్పొరేట్ అధిపతులకు అనుకూలం అని, దానికి నిరసనగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు,




ఉద్యోగులు పాల్గొని బిజెపి ప్రభుత్వంకు నిరసన తెలుపాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేకల దాసు,కలిందర్ అలీ ఖాన్, జోగుల మల్లయ్య,దాగం మల్లేష్,లింగం రవి,మిట్టపల్లి శ్రీనివా స్,మిట్ట పల్లి పౌలు.నాయకులు రంజిత్,దూలం శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, రాజు,మోహన్ సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు శ్రీకాంత్, మల్లయ్య,దొండ ప్రభాకర్,అరుణ, చిన్నయ్య, రమేష్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ




**స్టేషన్ ఘన్పూర్, జూలై 03 (జనంసాక్షి):** మండలంలోని తాటికొండ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఇదే పాఠశాలలో పనిచేస్తున్న సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయురాలు రుద్రమదేవి తన స్వంత ఖర్చులతో సుమారు12వేల విలువ గల టై, బెల్టులను ప్రదానం చేసారు. ఈ సందర్భంగా రుద్రమదేవి మాట్లా డుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఉండాలని, ఉన్నత చదువులు చదువుకొని మంచి భవిష్యత్తుని పొందాలని ఆకాంక్షించారు.ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి మాట్లాడు తూ విద్యార్థులు ప్రతిరోజు యూనిఫామ్‌తో పాటుటై బెల్ట్ ధరించి పాఠశాలకు రావాలని, విద్యార్థులు తప్పనిసరిగా సమయపాలన పాటించి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని అన్నారు.విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించి, గ్రామానికి, పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. టై, బెల్టులు బహుకరించిన ఉపాధ్యాయు రాలు రుద్రమ దేవికి పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బేతి మంజుల,ఉపాధ్యాయులు రుద్ర,రంజిత్ కుమార్, శ్రీనివాస్, రవీందర్, శ్రీనివాస్, మురళి, అనసూయ,సలావుద్దీన్,కృపమ్మ,సోమేశ్వరి, రవి, పిడి గిరెడ్డి ప్రమోద్ రెడ్డి పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

- రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, జులై 3 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిరిగా నాటాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గురువారం దామర మండలం ఓగులాపూర్ గ్రామంలోని సైలని బాబా దర్గాలో దర్గా పీఠాధిపతి హజ్రత్ పీర్ హాజి ముహమ్మద్ అబ్దుల్ హమీద్ షా మియ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. అంతకుముందు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి,వాటిని సంరక్షించే బాధ్యత తీసుకొని, భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలన్నారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు విరివిరిగా చెట్లను పెంచాలన్నారు. వాతావరణం ఆహ్లాదకరంగా ఉండడానికి ప్రధాన కారణం పచ్చదనం అని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. మనం దరం కలిసి ఈ బాధ్యతను నిర్వహిద్దాం , పచ్చని భవిష్యత్తును నిర్మిద్దాం అని అన్నారు.

# ఎమ్మార్పిస్ గ్రామ కమిటీ ఎన్నిక

- గ్రామశాఖ అధ్యక్షులు సందీప్ మాదిగ



**మల్హర్, జులై 03(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహలరావు మండల కేంద్రమైన తాడిచెర్ల లో ఎమ్మార్పి ఎస్ మలహార్ రావు మండల అధ్యక్షులు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్ మాదిగ,సీనియర్ నాయకుడు మంతెన సమ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ వేయడం జరిగింది.అధ్యక్షులుగా ఖమ్మంపల్లి సందీ ప్ మాదిగ, ఉపాధ్యక్షులుగా ఇందారపు రాజ సమ్మయ్య,ఇందారపు సాగర్, ప్రధాన కార్యదర్శిగా జంగం పోశయ్య,సహాయ కార్యదర్శిగా తుంగపల్లి రమేష్,ప్రచార కార్యదర్శిగా జంగం సమ్మయ్య, కోశాధికారిగా ఇందారపు వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షులుగా తాండ్ర మల్లేష్,కేసారపు చంద్రయ్య ను నియమించడం జరిగింది అని తెలిపారు. కార్యక్రమంలో ఇందారపు ప్రభాకర్ ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు ఇందారపు సిద్దు, బూడిద సదానందం, ఇందారపు కుమార్, ఇందారపు శ్రీకాంత్,బూడిద సది, తాండ్రపవన్,జంగం అనిల్,ఇందారపు చరణ్, ఇందారపు ఆది,తాండ్ర చిరంజీవి, పాల్గొన్నారు.

# వర్షాకాలంలో విద్యుత్ వినియోగం పట్ల జాగ్రత్తలు పాటించాలి

- రైతులు,గృహ వినియోగదారులకు విద్యుత్ శాఖ అవగాహన
- ఖానాపూర్ విద్యుత్ శాఖ ఏఈరాం సింగ్



**ఖానాపూర్ రూరల్ 3 జులై(జనంసాక్షి):** వర్షాకాలంలో విద్యుత్ వినియోగించే రైతులు, గృహ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని ఖానాపూర్ విద్యుత్ శాఖ ఏ ఈ రాంసింగ్ అన్నారు. ఈ సందర్భంగా గురు వారం ఆయన మాట్లాడుతూ తడిసిన సిమెంటు ఇనుప స్తంభాలను ముట్టరా దని ఇంటికి వచ్చిన సర్వీస్ వైర్లపై బట్టలు ఆరవేయడం వంటివి చేయకూ డదని ప్రతిరోజు గృహంలో వినియోగించే స్విచ్ బోర్డులను ఎప్పటికప్పుడు పరిశీలిం చాలని ఆయన అన్నారు రైతులు పంట పొలాలకు వెళ్లేటప్పుడు మోటార్ స్విచ్ బోర్డు ఆన్‌ఆఫ్ చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకో వాలని అలాగే రైతులు ఎవరు కూడా సొంతంగా ట్రాన్స్ఫార్మర్లు ఆఫ్ ఆన్ చేయకూడదని రైతులకు సూచించారు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వారానికి ఒక గ్రామంలో పొలం బాట అనే కార్యక్రమం ద్వారా రైతులకు ప్రమాదా లపై అవగాహన కల్పిస్తు న్నామన్నారు అత్యవసర సమయంలో సంబంధించిన విద్యుత్‌శాఖ అధికారు లు ఎల్లవేళలా అందుబా టులో ఉంటారని అని ఆయన అన్నారు అత్యవసర సమయంలో 1912 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమస్య ను తెలియజేస్తే అక్కడికి వెంటనే విద్యుత్ అధికారులు సంబంధిత లైన్లు వస్తారని ఆయన అన్నారు.

# ఆర్టీసీ బస్సు చార్జీలు భారీగా పెంచడాన్ని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ నాయకుడు మజర్



**నెరడిగొండ జూలై3(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలపై బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ తీవ్రంగా ఖండించారు.గురువారం రోజున విలేకరులతో బిఆర్ ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరుకే ఉచిత బస్సు-నిజానికి అంతా తూస్సేనని,పెరు ఉచితం వసూలు మాత్రం డబుల్ మగవారిపై వసూళ్లు చేస్తున్నారని అన్నారు. ఆదిలాబాద్ నుంచి గుడిహత్నూర్ వరకు గతంలో రూ.30 ఉన్న టికెట్టును ఇప్పుడు ఏకంగా రూ.20 పెంచి రూ.50 రూపాయలు వసూలు చేస్తున్నారని,ఇది మహిళల పేరిట ఉచితం అని మగవారి దగ్గర ఇద్దరి డబ్బులను వసూలు చేస్తున్నారని అన్నారు. ఆదిలాబాద్ నుంచి గుడిహత్నూర్ వరకు ప్రతీ రోజు సుమారు 200 మందే ప్రయాణిస్తే ఒక్కో వ్యక్తిపై రోజుకు రూ.40/- నెలకు రూ.12 వందలు అయితే సంవత్సరానికి రూ. 14,400/- 3 సంవత్సరాలకు రూ. 43,200/- ఒక వ్యక్తిపై భారం పడగా సుమారు 200 మంది మాత్రమే ప్రయాణిస్తే రూ. 8,640,000/- ఈ ప్రభుత్వం అదనంగా భారం వేస్తుందని మండిపడ్డారు. ఇలా రాష్ట్రం మంతట ఎన్నో కోట్ల భారం అమాయకమైన ప్రయాణికుల మీద వేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి డీజిల్ ధరలు పెరగలేదని అయిన బస్ చార్జీలు ఇంతటి పెద్ద మొత్తంలో పెంచి ప్రయాణికుల నడ్డి విరుస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి నిజంగా మహిళలకు ఉచిత బస్సు ఇచ్చే ఉద్యేశం ఉంటే మగవారిపై టికెట్లను పెంచి డబుల్ టికెట్లు వసూలు చేసి ఉండేది కాదని అన్నారు. దీనితో కాంగ్రెస్ ప్రభుత్వ కపటి ప్రేమబయటపడిందని అన్నారు.పెంచిన బస్ చార్జీలను ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

# రమేష్ మరణానికి కారణమైన కాంగ్రెస్ పార్టీ నాయకులను కఠినంగా శిక్షించాలి

- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ములుగు ప్రతినిధి,జులై 03(జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అన్యాయాన్ని ప్రశ్నిస్తూ నిజమైన అర్హులైన పేదలకు ఇవ్వాలని సోషల్ మీడియాలో ప్రశ్నించిన సోదరుడు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన చుక్కా రమేష్ ని కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు సమాచారం అందించి వారి ద్వారా అతనిని బెదిరించి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న తర్వాత తదుపరి మా నాయకుడు వచ్చాక నీ సంగతి చెప్తామని బెదిరించడంతో మనస్థాపానికి భయానికి గురి అయిన చుక్కా రమేష్ గురువారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు చల్వాయి గ్రామానికి చేరుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఇది ముమ్మాటికి ప్రభుత్వం చేసిన హత్య, అర్హులకు పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రశ్నిస్తున్న ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతిక దాడులు చేయడం ఆత్మహత్య చేసుకునే విధంగా మానసికంగా భయభ్రాంతులకు గురిచేయడం ములుగు జిల్లాలో పరిపాటిగా మారిందని అన్నారు.ఇప్పటికైనా ప్రశ్నిస్తున్న వారిపై ఇలా భౌతికదాడులు వారిని బెదిరించి మానసికంగా ఇబ్బంది పెట్టి చంపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ కఠినమైన చర్యలు తీసుకోవాలని దీనికి పూర్తి బాధ్యత గౌరవ జిల్లా మంత్రి సీతక్క బాధ్యత వహిస్తూ పార్టీ నాయకులను పార్టీ నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రధాన ప్రతిపక్షంగా ఎవరైతే ప్రాణాలను కోల్పోయిన దాడులకు గురి అవుతున్న వారికి అండగా బిఆర్ఎస్ అండగా ఉంటుందని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను. దయచేసి యువకులు మరియు ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వాళ్లు చేసిన అన్యాలను ప్రశ్నించండి. కానీ ఇలా ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఏదైనా ఉంటే బ్రతికి ఉండి సాధించుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు.నిందితులను వెంటనే అరెస్టు చేసి వారిపై చట్టప రంగా చర్యలు తీసుకొని ఆ కుటుంబానికి తీరని లోటు దయచేసి జిల్లా కలెక్టర్ ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్ శాఖ వారు రమేష్ యొక్క కాల్ డాటాను మరియు వాట్సాప్ చాటింగ్ అలాగే సాయంత్రం పూట వచ్చిన వారిని గుర్తించి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి నిందితులు ఎంతటి వారైనా ఏ స్థాయిలో ఉన్న శిక్షించాలని అలాగే వాళ్ళ వెనక ఉండి నడిపిస్తున్న నాయకులపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు.

# అధికార పార్టీ నాయకులే ఇసుక సూరులుబిజెపి టేకుమట్ల మండలం అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్



**టేకుమట్ల జూలై 03 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో అధికార పార్టీ నాయకులు ఇసుక సూరులుగా మారారని, మండల శివారులోని మానేరు వాగులో గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన అధికా ర పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో, దేవాలయాల నిర్మాణాల పేరు తో రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా జెసిబిల సహాయంతో ఇసుకను తోడే స్తున్నారని, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అక్రమంగా ఇసుకను రవా ణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూనే..అధికార పార్టీ నాయకుల ఇసుక మాఫియాకు వత్తాసు పలుకుతున్నాడని బిజెపి టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ ఆరోపించారు. గురువారం ఆయన గర్మిళ్లపల్లి గ్రామంలో అక్రమంగా ఇసుక డంప్ చేసిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడాతు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అధికార పార్టీ నాయకులు ఇసుక మాఫియా ముఠాగా ఏర్పడి యథేచ్ఛగా ఇసుకను మానేరు వాగు నుండి తరలిస్తూ గ్రామంలో ఒకచోట డంప్ చేసి..రాత్రిపూట పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుకను అక్రమంగా పట్టణాలకు తరలిస్తున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులకు ఒక రూల్.. సామాన్య ప్రజానీకానికి మరో రూల్ వర్తిస్తుం దా?అని ఆయన నిలదీశారు. సహజ వనరుల దోపిడిని అధికార పార్టీ నాయ కులు ప్రోత్సహిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఇసుక డంప్ ను సీజ్ చేసి..అక్రమంగా ఇసుకను డంపు చేసిన అధికార పార్టీ నాయకునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇప్పటికైనా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పందించి అక్రమ ఇసుక దందాను అరికట్టకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని నాగరాజు గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య జిల్లా నాయకులు ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు.

# బిఎల్‌వో శిక్షణ తరగతులను పర్యవేక్షించిన ఆర్డీవో వెంకన్న



**స్టేషన్ ఘన్పూర్, జూలై 03 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో బూతు స్థాయి అధికారుల(బిఎల్ ఓ)కు ఎన్నికల విధులకు సంబంధిం చిన ఒక్కరోజు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ బూతు స్థాయి అధికారుల శిక్షణ తరగతులను స్టేషన్ ఘన్పూర్ రెవెన్యూ డివిజనల్ అధి కారి డియస్ వెంకన్న గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లా డుతూ బిఎల్వోలు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ఎన్నికల విధులు సక్ర మంగా నిర్వర్తించేందుకు కృషి చేయాలని అన్నారు. ఎన్నికల సందర్భంగాపై అధికా రులు చెప్పిన సూచనలు బిఎల్వోలు పాటించాలని అన్నారు. అనంతరం బిఎల్ వోలకు ఆన్ లైన్ శిక్షణకు సంబంధించి పరీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మాస్టర్ ట్రైనర్స్ రాజేందర్,నరేందర్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, మండల పరిధిలోని బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# గుడుంబా రవాణా చేస్తున్న ఆటో పట్టి వేత..!

- ఇద్దరు వ్యక్తులు అరెస్టు



**నూగూర్ వెంకటాపురం జూలై 3(జనంసాక్షి):** మండల కేంద్రంలో స్థానిక ఎస్సైలు కె తిరుపతి రావు,తిరుపతి రెడ్డి, సాయి కృష్ణ, పోలీస్ సిబ్బంది, సహాయంతో గురువారం ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీ నిర్వహిస్తుండగా రెండు వాహనాలు హీరో సిటి ఢిలక్స్ బైక్, నంబర్ టిఎస్ 25బి 6877అనే బైక్, మరొకటి బజాజ్ ఆటో, నంబర్ టిఎస్ 03యూఏ 9681, ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించగా వారిని తనిఖీ చేయగా వారి వద్ద 360 లీటర్లు గుడుంబా దొరికిందని అన్నారు. దాని విలువ 1,44,000/- రూపాయలు ఉంటుందని తెలిపారు. ఆటోని ఎస్కార్ట్ గా ఉపయోగించిన బైక్ ని సిజ్ చేసి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశామని అన్నారు. వారి వివరాలు 1) కన్నీబోయిన మల్లేష్ తండ్రి వెంకయ్య వయసు :(40) కులం:యాదవ్, గ్రామం గొల్ల గూడెం, వెంకటాపురం మండలం, 2)నిమ్మల మనోజ్ తండ్రి బాబు, వయసు (26) కులం యాదవ్, వృత్తి ఆటో డ్రైవర్, గ్రామం కమలాపురం, మంగపేట మండలం, వీరు గుడుంబా చతీష్ ఘడ్ నుండి వెంకటాపురం తరలిస్తుందా పట్టు కున్నామని తెలిపారు. మండలంలో ఎవరైనా నిషేధిత గుడుంబా అమ్మిన, తయారు చేసిన, వారికీ సహాయం చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# లక్ష్మి నగరం ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం



**నూగూర్ వెంకటాపురం జూలై 3(జనంసాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని లక్ష్మి నగరం ఆశ్రమ పాఠశాల బాలుర వసతి గృహంలో డిఎంహెచ్ వో క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్యశిబిరం ఏర్పాటు చేశారు. ఆశ్రమ పాఠశాలలో 310 మంది పిల్లలను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. పాఠశాలలో నాణ్యత లోపం,ఆహారం, నీటి సరఫరా, వసతి గృహంలో పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్ పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. మురుగు నీరు వలన దోమ వస్తాయని, వాటి నివారణ గూర్చి వివరించారు. జ్వరాలు వాటి నివారణ, నియంత్రణ కోసం ఏసిఎం ని స్ప్రేయింగ్ చేయించారు. విద్యార్థుల అందరికి మందులు పంపిణీ చేశారు. అదనంగా తిప్పాపురం గ్రామం లో క్షయ స్క్రినింగ్ క్యాంపు నిర్వహి ంచి 100మంది పిల్లలకి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పవన్ ఎం ఎల్ హెచ్ పి, జ్యోతి ఎం ఎల్ హెచ్ పి, మనోహర్, స్నేహ,పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రాణంతో సమానంగా సేవలందిస్తా

• **మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట, జూలై 3 (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమంలో వెన్నంటి ఉండి బిఆర్ఎస్ పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న కార్యకర్తలకు ప్రాణంతో సమానంగా సేవలందిస్తూ అండగా నిలుస్తానని వారికి సమ ప్రాధాన్యత ఉంటుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.గురువారం నర్సంపేట రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సిటిజెన్ ఫంక్షన్ హాలులో నిర్వహిఒచారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు నిర్వహించారు.నర్సంపేట మం డలం ముత్యాలమ్మ తండా, చంద్రాయపల్లి, గురజాల గ్రామాల నుంచి పలు కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో నేను తెచ్చిన నిధులతోనే నియోజకవర్గంలో బ్రిడ్జిలు, చెక్ డ్యాంలు ,బీటీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నారని గెలిచినా ప్రత్యేకంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఈ ప్రాంతానికి ఎలాంటి నిధులు తీసుకురాలేదని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అభివృద్ధిపై ప్రజలు నిలదీస్తారని హడావుడిగా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడం విడ్డూ రగా ఉందన్నారు.ఎన్నికల జిమ్మిక్కుల కోసమే కాంగ్రెస్ నాయకులు సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు పేరుతో మరోసారి వంచనకు గురి చేయడానికి ప్రయత్నిస్తున్నారని పాలకుల తీరును ఎండ గట్టారు. శిలాఫలకాలు, జీవోలు,ఏజెన్సీ పేరు లేకుండానే శంకుస్థాప నలు ప్రారంభోత్సవాలు చేయాల్సిన అవసరం ఏముందో చెప్పాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మండల పార్టీ కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్కెట్ కార్యదర్శిపై దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

• **ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను భాస్కర్**



**స్టేషన్ ఘన్పూర్, జూలై 03 (జనంసాక్షి):** మార్కెట్ కార్యదర్శి పై దాడి చేసిన మార్కెట్ వైస్ చైర్మన్ పై చట్టపరంగా చర్యలు తీసుకొని,అతని పదవి నుంచి తొలగించాలని మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, స్టేషన్ ఘన్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి జన్ను భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు.మహబూబునగర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్ పై బుధవారం ఆ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దాడి చేసిన విషయాన్ని ముక్త కంఠంతో ఖండిస్తూ, టీఎన్ జివోఎస్ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం కేంద్ర అధ్యక్షుడు చిలుక నరసింహ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముకురమ్ ఆదేశాల మేరకు గురువారం స్టేషన్ ఘన్పూర్ మార్కెట్ కమిటీ కార్యాలయము ముందు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జన్ను భాస్కర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు అందరు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయటం జరిగింది.ఈ సందర్భంగా జన్ను భాస్కర్ మాట్లాడుతూ మార్కెట్ కార్యదర్శిపై దాడి చేసిన వైస్ చైర్మన్ ను తన పదవి నుండి తొలగించేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మార్కెట్ కమిటీ ఉద్యోగుల భద్రత, సురక్షను నిర్ధారించాలని,వైస్ చైర్మన్ యొక్క ఆమర్యాదపు ప్రవ ర్తనకు కఠిన మైన చర్యలు తీసుకోవాలని కోరారు.మార్కెటింగ్ శాఖ ఉన్నత అధికారు లు వైస్ చైర్మన్ పై చట్ట ప్రకారం వారిని ఆ పదవి నుండి తొలగించుటకు చర్యలు తీసుకోగలరని అని కోరారు.ఈ కార్యక్రమంలో డేవిడ్, మల్లేశం, ఆలీ, వెంకన్న, ప్రవీణ్, అనిల్, లక్ష్మి, అశోక్, లక్ష్మీనారాయణ, వెంకన్న, మార్కెట్ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



**నూగూర్ వెంకటాపురం జూలై 3(జనంసాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. గోవిందరావుపేట మండలం లోని చలవాయి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న చుక్క రమేష్ కుటుంబాన్ని పరామర్శించెందుకు బయలుదేరిన బి ఆర్ ఏస్ నాయకులు, కార్యకర్తలను ముందస్తు అరెస్ట్ చేసారు. బి ఆర్ ఏస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు తో పాటు పార్టీ సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మి నారాయణ, ముడుంబా శ్రీనివాస్ ,జాగరా శివాజీ యాదవ్ , యూత్ అధ్యక్షులు కొండపర్తి నాని ,సాయి సాధనపల్లి చిట్టిబాబు తదితరులు ఉన్నారు.అరెస్టులను ఖండించిన బిఅర్ఎస్..ఈ అరాచక ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర గోస పడుతున్నారని బిఅర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు అన్నారు.ఈ ప్రభుత్వ నిర్బంధ విధానాలను ప్రజల్లోకి తీసుకవెళ్లి స్థానిక సంస్థల్లో బుద్ది చెప్పుతా మన్నారు.ఈ నిరంకుశ విధానాన్ని బిఅర్ఎస్ పార్టీ ఖండిస్తుందన్నారు.

# ఉప్పరపల్లిలో పీరిమ్మల సందడి

• **కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్న భక్తులు**



**చెన్నారావుపేట, జూలై3(జనంసాక్షి):** మండలం లోని ఉప్పరపల్లి గ్రామంలో గురువారం పీరిమ్మలు సందడి చేశాయి. మొహర్రం పండుగ వేడుకలను పురస్కరించుకొని గ్రామంలోని ముస్లిం హిందూ సోదరులు కలిసి పీరిమ్మలను ఇంటింటికి తిప్పారు.పీరిమ్మలకు కుడుకలు, దట్టీలను కానుకగా సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు షరీఫ్, సోహెల్, ఇస్మాయిల్, సంజేర్, ఫరీద్, ఆజం, ఆఫీల్, ఫసి, రహమాన్,పాల్గొన్నారు.

### డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు

## బి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



**మహదేవపూర్ జూలై 3(జనంసాక్షి):** డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షు మహదేవపూర్ జోన్ బాధ్యులు బొమ్మన తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో డిటిఎఫ్ సభ్యత్వ నమోదు చేయించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డిటిహెచ్ జిల్లా ఉపాధ్యక్షులు బి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.మహాదేవపూర్ మండల శాఖ వార్షిక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జడ్పీహెచ్ఎస్ సూరారం. బొమ్మపూర్.ప్రాథమిక పాఠశాల అంబటిపల్లి. సూరారం.రాపల్లి కోట పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు చేయించడం జరిగినది. పెండింగ్ బిల్స్ పదవి విరమణ బెనిఫిట్స్ పెండింగ్ డీఏలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరినారు, అనంతరం మండల అధ్యక్షులు మడక మధు. మండల ప్రధాన కార్యదర్శి సారంగపాణి. మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి బడ్జెట్లో 15% నిధులు కేటాయించాలని అన్నారు . కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని వృత్తి నిబద్ధత సామాజిక బాధ్యత లో భాగంగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు డిటిఎఫ్ సంఘంలో చేరి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యావ్యవస్థను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సిహెచ్ మొండయ్య, మేకల ఎర్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు బిక్షపతి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని అన్నారు.

## హైదరాబాద్లో జరిగే ఖర్గే సభకు తరలిరావాలి



**పాలకుర్తి, జూలై 3(జనంసాక్షి):** హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో (నేడు శుక్రవారం) జరిగే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు పిలుపు నిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లోటీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన నియోజ కవర్గస్థా యి ముఖ్య కార్యకర్తల సమావేశానికి శ్రీనుబాబు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, కార్యకర్తల్లో సమష్టి నాయకత్వం ప్రోత్సహించేం దుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేందుకు చేయాలని అన్నారు.

## విద్యుత్ షాక్‌తో లేగ దూడలు మృతి



**పర్వతగిరి జూలై 3 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో రెండు లేగ దూడలు మరణించాయి. వివరాల్లోకివెళ్తే.. పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బొట్ల కొమురయ్య అనే రైతు పశువులను మేతకు తీసుకు వెళ్లాడు. మడ్డి ఎల్లమ్మ పొలంలోని ట్రాన్స్ ఫారం కిందికి ఉండటంతో తీగలు తగిలి విద్యుత్ షాక్‌తో దూడలు అక్కడికక్కడే మృతి చెందాయి. సుమారులక్ష రూపా యల దూడలను నష్టపోయానని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శ

• **బిఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్**



**మహదేవపూర్,జూలై 3(జనంసాక్షి):** ఇటివల్లే అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను మంథని నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ గురువారం రోజున పరమర్శిచారు.మహదేవపూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు ఓడేటి సప్న కుమారుడు ఆరోగ్యంతో బాధపడుతున్నందున వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా అన్నారం గ్రామంలో నగునూరి రాజేందర్ ఇటీవల శస్త్ర చికిత్స జరగగా కొండపోచయ్య కిడ్నీ సమస్యతో బాధపడుతున్నందున. ములకల పూసక్క ఇటివల్ల మరణించగా వారి కుటుంబాని మొండయ్య అనారోగ్యంతో సత్య చికిత్స జరగగా అనారోగ్యంతో బాధపడుతున్న చాంద్ పాషా ను పరామర్శించడం జరిగింది. ఆయన వెంట. అన్నారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రత్న పద్మ మొండయ్య. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు. మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమతా మనోహర్. మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నగునూరి కిష్టయ్య మంచినీళ్ల శ్రీనివాస్. కేదారి గీత. పాల్గొన్నారు.

## టెక్నీషియన్ ఫిట్ సెక్రటరీ ఏకగ్రీవ ఎన్నిక



**భూపాలపల్లి, జూలై 3 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా లోనీ కొమురయ్య భవన్ నందు కే టి కే -6 ఇంక్లైన్ టెక్నీషియన్ల సమావేశం పిట్ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా.ముఖ్యఅతిథిగా ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోటప లుకుల రమేష్ హాజరైనారు.ఈ సందర్భంగా మెకానికల్ చార్జంట్ సాయి ఏఐటియూసి యూనియన్ లో చేరారు. ఈ సమావేశంలో దాదాపు గా టెక్నీషియన్లు 30 మంది కి పైగా హాజరై, టెక్నీషియన్ ఫిట్ కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు , పిట్ సెక్రట రీగా జగన్ ఫిట్టర్ , అసిస్టెంట్ పిట్ సెక్రటరీగా సత్యనారాయణ ఎలక్ట్రీషి యన్ , టెక్నీషియన్ ఇంచార్జిగా యక నారాయణ చారి , ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్కే కరీం భాషా, కమిటీ సలహాదారులుగా శ్రీనివాస్ , రిలే డి షిఫ్ట్ ఇంచార్జి అనిల్ , రిలే ఏ ఇన్చార్జి చిరంజీవి , రిలే సి ఇంచార్జి రాము లనూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో నూకల చంద్రమౌళి , భూపాలపల్లి ఏరియా టెక్నీషియన్ ఇంచార్జ్ రవి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ రాజన్న,హకీమ్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు గణేష్,పాల్గొన్నారు.

# డిప్యూటీ సూపరిండెంట్‌కు సమ్మె నోటీస్

• ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు

**మంచిర్యాల ప్రతినిధి జులై 3 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడ్ లను అమలు చేయడం కేవలం వ్యాపార వర్గాలకు వ్యాపారాన్ని సులభతరం చేసేందుకు మాత్రమే ఉపయోగపడతాయని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఒత్తిడి తేవడానికి జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు. కోరారు.గురువారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూస్కీమ్ లో నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన తెలుపుతూ విధుల్లో పాల్గొంటారని డిప్యూటీ సూపరిండెంట్ విశ్వేశ్వర్ రెడ్డి కి సమ్మె నోటీస్ ఇచ్చామని తెలిపారు.నేషనల్ హెల్త్ స్కీమ్ లో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ ఇతర రాష్ట్రాలలో రెగ్యులర్ చేస్తున్న విధంగా ఒక టైం పీరియడ్ 10 సంవత్సరాలు పూర్తి చేసిన వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.2018లో జీవో నెంబర్ 510 ద్వారా నష్టపోయిన ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల ందరికీ క్యాడర్ ఫిక్సేషన్ చేసి బేసిక్ వేతనం అమలు చేయాల న్నారు.2018 లో విడుదల చేశారు దానికి సంబంధించిన 7 నెలల ఏరియర్స్ బకాయిలు వెంటనే



చెల్లించాలని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న ఈ నాలుగు కోడ్‌లు దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని ఉద్యోగులను వారి హక్కులను కోల్పోయే విధంగా మాత్రమే ఉంటాయని ఇది కేంద్ర ప్రభుత్వం వ్యాపార వర్గాలకు బడా పారిశ్రామి కవేత్తలకు అనుకూలమైనటువంటి నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ స్కీమ్ సంఘం జిల్లా కార్యదర్శి దేవనబోయిన బాపు,కళావతి, శ్రీవాణి,భాగ్యలు పాల్గొన్నారు.

## సకల కళల సంబురాల జాతర పోస్టర్ల విడుదల



**బెల్లంపల్లి, జులై 3, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్ చేతుల మీదుగా సకల కళల సంబురాల జాతర పోస్టర్లను విడుదల చేశారు. తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జేబి కల్చర్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 12, 13 తేదీలలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం ఏర్పాటు చేసే సకల కళల సంబరాల జాతర 2025, 1116 మంది కళాకారులతో 30 గంటల ప్రదర్శన ఏర్పాటు చేయబడుతుందని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమండ్ల మధుకర్ తెలిపారు. పెద్ద ఎత్తున జరిగే సకల కళల సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దావ రమేష్ బాబు, జేబి కల్చర్ ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షుడు జాడాల శివ, సంస్థ ప్రధాన కార్యదర్శి పిఆర్ ప్రసాద్, మంచిర్యాల జిల్లా నృత్య కళ సమాఖ్య సభ్యులు రామగిరి అర్జున్, వేల్పుల రమేష్, అడ్డురి గిరి, అడ్డగూరి లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం పట్టణ అధ్యక్షుడు జంజర్ల దినేష్ కుమార్, నటరాజ డాన్స్ అకాడమీ నాట్యచారి అర్చన, బొంకూరి రాంచందర్, సకినాల రాజేశ్వర్, గాయకులు జెంగిలి బాలకృష్ణ, రాములు, వివిధ రంగాల కళాకారులు పాల్గొన్నారు.

## రోశయ్య జయంతి నిర్వహించడంపై హర్షం



**బెల్లంపల్లి, జులై 3, (జనంసాక్షి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయమని జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు బాల సంతోష్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 16 ఆర్థిక మంత్రిగా బడ్జెట్ ప్రవేశ పెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమం త్రిగా, తమిళనాడు గవర్నర్‌గా పనిచేసి పార్టీలకు అతీతంగా దేశ నాయకుల మన్ననలు పొందారని అన్నారు. మహోన్నతమైన రోశయ్య జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం గొప్ప విషయం అన్నారు. రోశయ్య విగ్రహాన్ని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు విస్తరణ చేపట్టాలి



**రామకృష్ణాపూర్, జులై 03 (జనంసాక్షి):** ఇటీవల ప్రారంభమైన క్యాతనపల్లి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి కి ఇరువైపుల రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని వివేక్ యువసేన సభ్యులు కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ రాజుకు గురువారం వినతి పత్రం అందజేశారు.వంతెనపై వీధి దీపాలు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే స్థానిక శ్రీనివాస్ గార్డెన్ నుండి కుర్మపల్లి అండర్ బ్రిడ్జ్ వరకు ఏర్పాటు చేసిన నాలుగు వరుసల రోడ్డుపై వైట్ లైనింగ్ ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు. ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే కమిషనర్ స్పందించి రోడ్డు విస్తరణ పనులు, వైట్ లైనింగ్, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వివేక్ యువసేన సభ్యులు మహంకాళి శ్రీనివాస్, ఎల్పుల సత్యనారాయణ, మహేష్, సురేష్, సందీప్ ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**స్టేషన్ ఘన్పూర్,జూలై 03(జనంసాక్షి):** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ రెడ్డి, ప్రైవేట్ కళాశాల అధ్యాపకుడు గంగుల గంగాధర్ రెడ్డి తండ్రి అయిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు గంగుల నర్సింహారెడ్డి ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసు కున్న జడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్ తోపాటు బిఆర్ఎస్ నాయకులు గురువా రం గ్రామానికి చేరుకొని గంగుల నరసింహారెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మార పాక రవి తో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ ముక్కెర మహేందర్,నాయకులు కనకం గణేష్, గుండె మల్లేష్, మారపాక బాబు, సంపత్, మారబోయిన దశరథ, రంగు రమేష్, కొండల్ రెడ్డి, గోవిందు అశోక్, ముస్తాఫ్, మధుకర్ యాదవ్, రంజిత్, లింగస్వామి, బిక్షపతి, గోదారి రమేష్, రాజు రెడ్డి, కొమురయ్య, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలిబి ఎస్ఎఫ్ఐ



**పరకాల, జులై 3 (జనంసాక్షి):** పరకాల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ డిమాండ్ చేశారు. గురువారం రోజున పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లారెడ్డి పల్లి స్కూల్ లో విద్యార్థులు 50 మందికి పైగా ఉన్నారని విద్యార్థులకు రూమ్స్ లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థులకు వెంటనే నూతన బిల్డింగ్ నిర్మించాలని,రాజీ పేట ప్రైమర్ స్కూల్లో ఒకే రూమ్ ఉండడం వల్ల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. పరకాల ఎంఈఓ గారు వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, కార్యదర్శి కోగీల సాయి తేజ, ఉపాధ్యక్షుడు యశ్వంత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత

**శాయంపేట, జూలై 3 (జనంసాక్షి):** శాయంపేట ఎస్సై పరమేశ్వర్ తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా నేరేడుపల్లి గ్రామస్తుడు అయిన ముక్క సుదర్శన్ కిరాణం షాపులో ప్రభుత్వ నిషేధిత టోబాకో పాకెట్లు అమ్ముతున్నారనే సమాచారం రాగ వెంటనే నేరేడుపల్లి గ్రామంలోని సుదర్శన్ కిరాణం షాపులో తనిఖీ చేయగా అక్కడ ప్రభుత్వ నిషేధిత టోబాకో ప్యాకెట్లు లభించాయని వాటి విలువ 2282/- ఉంటుందని తెలిపి పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది, ఎవరైనా ప్రభుత్వ నిషేదించిన గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని శాయంపేట ఎస్సై పరమేశ్వర్ ఈ సందర్భంగా తెలియజేసారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**స్టేషన్ ఘన్పూర్,జూలై 03(జనంసాక్షి):** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ రెడ్డి, ప్రైవేట్ కళాశాల అధ్యాపకుడు గంగుల గంగాధర్ రెడ్డి తండ్రి అయిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు గంగుల నర్సింహారెడ్డి ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసు కున్న జడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్ తోపాటు బిఆర్ఎస్ నాయకులు గురువారం గ్రామానికి చేరుకొని గంగుల నరసింహారెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మారపాక రవితో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ ముక్కెర మహేందర్,నాయకులు కనకం గణేష్, గుండె మల్లేష్, మారపాక బాబు, సంపత్, మారబోయిన దశరథ, రంగు రమేష్, కొండల్ రెడ్డి, గోవిందు అశోక్, ముస్తాఫ్, మధుకర్ యాదవ్, రంజిత్, లింగస్వామి, బిక్షపతి, గోదారి రమేష్, రాజు రెడ్డి, కొమురయ్య, పాల్గొన్నారు.

రేషన్ కార్డ్ ల వెరిఫికేషన్ ప్రక్రియ ను పకడ్బందీగా నిర్వహించండి

## రేషన్ కార్డు వెరిఫికేషన్ అధికారులతో సమావేశం



**వరంగల్ ఎంజీఎం, జూలై 3(జనంసాక్షి):** రేషన్ కార్డ్‌ల వెరిఫికేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్లో రేషన్ కార్డ్ వెరిఫికేషన్ అధికారులు, ఆర్ ఐ లు, ఆర్‌ఓలతో రేషన్ కార్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పురోగతిని కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లో వరంగల్ జిల్లాకు సంబంధించి కొత్త రేషన్ కార్డుల కోసం 12,200 దరఖాస్తులు, హనుమకొండ జిల్లా కు సంబంధించి 16,700 కొత్త రేషన్ కార్డు ల కోసం దరఖాస్తులు రావడం జరిగిందని, వరంగల్ జిల్లా పరిధిలో ఇప్పటికే 50% వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి అయిందని, మిగతా దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను ఈనెల 10 లోగా పూర్తి చేయాలని, ఇందు కోసం వెరిఫికేషన్ అధికారులు ఉదయం నుండి క్షేత్రస్థాయిలో పని చేయాలని వీటితో సమాంతరంగా ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ ఇవ్వడం తో పాటు రెగ్యులర్ విధులను కూడా నిర్వహించాలని అన్నారు.ఆర్‌ఓలు ఆర్‌ఐలు నిరంతరం ఇట్టి ప్రక్రియను పర్యవేక్షించాలని ఏవైనా సాంకే తిక సమస్యలు ఉత్పన్నమైతే డిఎస్‌డిఓ సాంకేతిక సహకారంతో సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య,డిప్యూటీ కమిషనర్లు రవీందర్ ప్రసన్న రాణి ఆర్‌ఓలు యూసు ఫొద్దిన్,షహజాది బేగం టిఎంసి రమేష్ కమ్యూనిటీ ఆర్గనైజర్ పాల్గొన్నారు.

బిజెపి పార్టీ బీసీలను మోసం చేసిందని

## విజయ గిరి సమ్మయ్య అనడం విడురంగాఉంది

• బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు కన్నెబోయిన ఐలయ్య



**మహదేవపూర్ జులై 3(జనంసాక్షి):** బిజెపి పార్టీ మోసం చేసిందని బీసీ సంఘం డివిజన్ నాయకుడు విజయగిరి సమ్మయ్య అనడం సిగ్గు శెట్టిగా ఉందని బిజెపి పార్టీ మండల సీనియర్ నాయకుడు కన్నెబోయిన ఐలయ్య తమ ప్రకటనల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు కన్నెవేయిన ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ. బిజెపి పార్టీ అన్ని కుల మత సంఘాలను కలుపుకొని పోయే పార్టీగా రాష్ట్రంలోనే కాకుండా దేశంలో అవతరించిందని బిజెపి పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అటువంటి ఆలోచనలు మానుకోవాలని హెచ్చరిస్తున్నామన్నారు. అలాగే మీరు పని చేసే పార్టీలో ఎంత మంది బీసీ బిడ్డలు గ్రామస్థాయి నుండి మొదలుకొని రాష్ట్రస్థాయి వరకు వాటికి అవకాశాలు కల్పించారు చెప్పాలని డిమాండ్ చేశారు.

# గిరిజన గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి

• ప్రధాన రహదారిపై సిపిఐఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

**నూగూర్ వెంకటాపురం,జూలై 3(జనంసాక్షి):** బస్సులు సరిగా నడవక ఉద్యోగస్తులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఏదిర వరకు బస్సు సౌకర్యం కల్పించాలని భద్రాచలం- వెంకటాపురం ప్రధాన రహదారిపై కంకల వాగు వద్ద సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ.. ఏదిర వద్ద రాళ్ళవాగు పై నిర్మించిన వంతెన గడ్డర్ కుంగిపోయి నెలలు గడుస్తున్న వంతెన పనులు పూర్తి చేయకపోవడంతో గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్రిడ్జి నిర్మాణం పరమతులు చేపట్టకుండా బ్రిడ్జి పక్క నుండి అధికారులు తాత్కాలిక ఆ రహదారి ఏర్పాటు చేశారు. రహదారి చిన్నపాటి వర్షానికి భద్రాద్రి జిల్లా చర్ల మండలం నుంచి వస్తున్న ఇసుక లారీల కారణంగా బురదమయం అవుతుంది. దాంతో భద్రాచలం డిపో నుంచి వెంకటాపురం వాజేడు మండలాలకు నడుస్తున్న ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేస్తున్నారన్నారు. దాని కారణంగా ఎదుర నుంచి వాజేడు జూనియర్ కాలేజీకి వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా వెంకటాపురం మండలం నుంచి ఎదిర వరకు ప్రతిరోజు గిరిజన గ్రామాల్లో విధులకు వెళ్లే ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గంటకు పైగా రాస్తారోకో నిర్వహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది.




సంఘటన ప్రాంతానికి చేరుకున్న ఎస్సై తిరుపతి రావు వారికి నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. డిపో మేనేజర్‌తో ఫోన్లో మాట్లాడిన ఎస్సై వరంగల్ డిపో నుంచి వెంకటాపురం వస్తున్న బస్సులు నైన ఏదిర వరకు పొడిగించేల చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్ కు వివరించారు. స్పందించిన డిపో మేనేజర్ రెండు రోజుల్లో బస్సులను నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీని ఇచ్చారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కట్ల నరసింహాచారి, చిట్టెం ఆదినారా యణ, కోకిల మాణిక్యం, బంటు పోషాలు , బోగట సాంబి ,దర్రా ఆనంద్, మేస్త్రి సమ్మయ్య పాల్గొన్నారు.

## కోనాపురంలో ఘనంగా భీరన్న భోనాలు



**చెన్నారావుపేట,జులై 3(జనంసాక్షి):** మండలంలోని కోనాపురం గ్రామంలో బీరన్న బోనాల ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆషాడ మాసం ఆరంభం కావడంతో తమ ఇలవేల్పు అయిన బీరన్నకు తొలిబోనంను కురుమ కులస్తులు డప్పు చప్పుల్ల నడుమ తీసుకువెళ్లి వీరన్న గుడిలో సమర్పించారు. దీంతో గ్రామంలో సందడి వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో కోరె ప్రభాకర్, పోతరాజు వీరస్వామి, యూత్ అధ్యక్షులు ఈర నవీన్, ఉపాధ్యక్షులు పోతరాజు రాజు, సురేష్, హరీష్ అనిల్, మహిళలు పాల్గొన్నారు.

### ఒద్దుల రాంరెడ్డి దశ దిన కార్యక్రమానికి హాజరైన

## కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహార్



**గణపురం, జులై 03 (జనంసాక్షి):** మండలం లోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఒ ద్ధుల రామ్ రెడ్డి ఇటివల కాలంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి మృతిచెందగా వారి కుటుంబసభ్యులను గురువారం పరమర్శించిన బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అనుచరుడు,కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మొంగాని మనోహర్ మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులకి మనోధైర్తం కల్పించారు. ఈ కార్యక్రమంలో కెటిఆర్ సేన రాష్ట్ర ప్రదాన కార్యదర్శి శిలం స్వామి, భూపాలపల్లి జిల్లా కెటిఆర్ సేన అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి ,వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్ ,మహబుబాబాద్ జిల్లా అధ్యక్షులు తరుణ్ నాయక్ ,నియొజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు జిల్లా ప్రదాన కార్యదర్శి ఆశోక్ ,సొషల్ మిడియా ఇంచార్జ దేవేందర్ పటెల్ ,మండల అధ్యక్షులు తిరపతి,రాకేశ్ ,దిలీప్ ,భాస్కర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదల ఇంటి కల సాకారం

• మట్టి బాలరాజు



**బచ్చన్నపేట ,జులై 3 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్లతో పేదల ఇంటి కల సహకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండలం ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు అన్నారు. గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇంటి కల నెరవేర్చడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మండల ంలోని తమ్మడపల్లి గ్రామంలో, గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ రెడ్డి,కొడ వటూరు డైరెక్టర్ కాశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ సానిక రాజు, రమేష్ .గోలకొండ నాగరాజులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు.

## రుద్రారంలో ఉచిత వైద్య శిబిరం



**మల్హార్, జులై 03(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలం లోని రుద్రారం గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాడిచర్ల వైద్యాధికారి డాక్టర్ వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పాల్గొని మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో పెషేంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. గ్రామ ప్రజలకు వర్షకాలం సీజన్‌లో పాటించాలిసిన జాగ్రత్తలు, సీజనల్ వ్యాదుల గురించి తెలియజేశారు.వైద్యధికారి డాక్టర్ వినయ్ భాస్కర్, హెల్త్ సూపర్ వైజర్, పంచాయతీ సెక్రటరీ సాయి చరణ్, హెల్త్ అసిస్టెంట్లు,ఎఎన్ఎంలు, ఆశ వర్కర్స్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

• మున్సిపల్ కమిషనర్ సుష్మ



**పరకాల, జులై 3(జనంసాక్షి):** పరకాల మున్సిపల్ పరిధిలోని వ్యాపారస్తులు, ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ కే సుష్మ అన్నారు. ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ట్రేడ్ లైసెన్స్, ఇంటి పన్ను తదితర పనులపై మున్సిపల్ అధికారులు ఫోన్ ఫోన్ చేయరని తెలిపారు. కమిషనర్, మున్సిపల్ అధికారులమని ట్రేడ్ లైసెన్స్, ఇంటి పన్నులు చెల్లిస్తామని చేసే నకిలీ ఫోన్ కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు ఇలాంటి నకిలీ కాల్స్ వస్తే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

## దీర్ఘకాలిక సమస్యలపై పరిష్కారం చూపాలి



**మంగపేట జూలై03(జనంసాక్షి):** మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలపై వెంటనే పరిష్కారం చూపాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి బానోత్ బద్రు నాయక్‌కు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బిజెపి పార్టీ బూత్ మండలశాఖ అధ్యక్షుడు ఎడ్లపల్లి సాయిరాం ఆధ్వర్యంలో గ్రామాల్లో నెలకొన్న దీర్వకాలిక సమస్యలపై వెంటనే పరిష్కారం చూపాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బానోత్ బద్రు నాయక్‌కు వినతి పత్రం అందజేయగా వారు సానుకూలంగా స్పందించడం జరిగిందని త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండి యాకూబ్ పాషా, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ చల్లా రాంకీ, మాజీ మండల అధ్యక్షులు పల్నాటి సతీష్, మండల ప్రధాన కార్యదర్శి బోల్లికొండ సాంబయ్య, బలగాని కొమరయ్య, కర్రి శ్రీనివాస్, మండల సోషల్ మీడియా ఇన్చార్జి ఎంబటి నవీన్, బీజేవైఎం జిల్లాకార్యదర్శి కటుకోజు ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట తహసీల్దార్‌గా రామానుజాచారి



**బచ్చన్నపేట, జులై 3 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండల తహసీల్దార్‌గా రామానుజాచారి గురువారం విధుల బాధ్యతలు చేపట్టారు. బచ్చన్నపేట రెవెన్యూ కార్యాలయంలో కొంతకాలం డిప్యూటీ తహసీల్దార్ గా తదుపరి తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఫణి కిషోర్ , జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం ప్రస్తుతం రఘునాథపల్లి మండలం తహసీల్దారుగా బదిలీపై వెళ్లారు. నర్మెట మండలంలో కొంతకా లంగా తహసీల్దార్ గా పనిచేసిన రామా నుజాచారి బచ్చన్నపేట తహసీల్దా రుగా విధుల బాధ్యతలు చేపట్టారు. రఘునాథ్ పల్లిలో డీటీ గా పనిచేసిన శంకర్ బదిలీపై బచ్చన్నపేట డిటీగా విధుల బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన వారు మాట్లాడుతూ భూభారతి రైతుల సమస్యలు ఏమున్నా మధ్య వర్తుల పైరవీల్లేకుండా నేరుగా సంప్రదించాలని, సమస్యలు పరిష్కరించు కోవాలని వెల్లడించారుఎంఆర్ఐ వంశీకృష్ణ, యాకయ్య , నాగరాజు , రెవెన్యూ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## నూతన భవన నిర్మాణాల పనితీరును పరిశీలన

• కాటారం సబ్ కలెక్టర్ మాయక్ సింగ్



**మహా ముత్తారం జూలై 03(జనంసాక్షి):** మండల కేంద్రంలో నూతనంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం పనితీరును, కస్తూరిబా హాస్టల్ ను కాటారం సబ్ కలెక్టర్ మాయక్ సింగ్ పరిశీలించారు. గురువారం మండల తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్ తో కలిసి నూతన భవన నిర్మాణాలు వాటి పనులు ఇంతవరకు చేశారు, ఇంకా ఎంత పని మిగులుబడి ఉందని క్షుణ్ణంగా పరిశీలించారు. అతి త్వరగా పనులను వేగవంతం చేస్తూ పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ఆయన వెంట తాసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో శ్రీనివాస రావు పాల్గొన్నారు

## బిఎల్ఓలకు ట్రైనింగ్ క్లాసులు




**నల్లబెల్లి, జులై 3 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జడ్పీ ఎస్ఎస్ పాఠశాలలో ఇంటింటి ఓటర్ సర్వే పై బిఎల్ఓ లకు ట్రైనింగ్ క్లాసులను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డిఓ ఉమారాణి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బిఎల్ఓ లు పనిచేసే విధానం పై తగిన సలహాలు సూచనలను తెలియజేశారు. ఇంటింటి ఓటర్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముప్పుకృష్ణ, ఆర్ఐ కార్తీక్, చామంతి, ఏఎల్ఎంటిఎస్ సుధాకర్ రావు, సతీష్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దాతల కోరిక మేరకు అన్నదానం

**బెల్లంపల్లి, జులై 3, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద గురువారం దాతల కోరిక మేరకు అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని, దాతల కోరిక మేరకు బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 334వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నేటి కార్యక్రమం పేరు చెప్పుకోవడానికి ఇష్టపడని గుప్త దాత (సౌదీ) సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహించమన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అతిథులు బాలాజీ సోని, కమల్ బజాజ్, శకుంతల మొదాని, విజయలక్ష్మి లోయ, గీత లడ్డా, అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, అమూల్య, జంజర్ల దినేష్ కుమార్, మేడిపల్లి రమేష్, యండి యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీతక్క అనుచరులు

- ములుగు నియోజకవర్గ ఇన్చార్జీ బడే నాగజ్యోతి





**ఏటూరునాగారం,జులై03(జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్లుఎంపికలో అన్యాయాన్ని ప్రశ్నిస్తూ నిజమైన అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వాలని సోషల్ మీడియా లో ప్రశ్నించిన సోదరుడు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన చుక్కా రమేష్ని కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు సమాచారం అందించి వారి ద్వారా అతనిని బెదిరించి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న తర్వాత తదుపరి మా నాయకుడు వచ్చాక నీ సంగతి చెప్తామని బెదిరించడంతో మనస్థాపానికి భయానికి గురి అయిన చుక్కా రమేష్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జ్ బడే నాగజ్యోతి చల్వాయి గ్రామానికి మృతుని కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్న క్రమంలో ఏటూరునాగారం లో పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడం జరిగింది. అరెస్టును ఖండిస్తూ నాగజ్యోతి మాట్లాడుతూ, ఇది ముమ్మాటికి ప్రభుత్వం చేసిన హత్య అర్హులకు పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రశ్నిస్తున్న ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతిక దాడులు చేయడం ఆత్మహత్య చేసుకునే విధంగా మానసికంగా భయభ్రాంతులకు గురిచేయడం ములుగు జిల్లాలో పరిపాటిగా మారిందని అన్నారు.ఇప్పటికైనా ప్రశ్నిస్తున్న వారిపై ఇలా భౌతికదాడులు వారిని బెదిరించి మానసికంగా ఇబ్బంది పెట్టి చంపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ కటినమైన చర్యలు తీసుకోవాలని దీనికి పూర్తి బాధ్యత జిల్లా మంత్రి సీతక్క బాధ్యత వహిస్తూ పార్టీ నాయకులను పార్టీ నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రధాన ప్రతిపక్షంగా ఎవరైతే ప్రాణాలను కోల్పోయిన దాడులకు గురి అవుతున్న వారికి అండగా బిఆర్ఎస్ అండగా ఉంటుందని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను దయచేసి యువకులు మరియు ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వాళ్లు చేసిన అన్యాలను ప్రశ్నించండి కానీ ఇలా ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఏదైనా ఉంటే బ్రతికి ఉండి సాధించుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు.నిందితులను వెంటనే అరెస్టు చేసి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని ఆ కుటుంబానికి తీరని లోటు దయచేసి జిల్లా కలెక్టర్ ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్ శాఖ వారు రమేష్ యొక్క కాల్ డాటా ను మరియు వాట్సాప్ చాటింగ్ అలాగే సాయంత్రం పూట వచ్చిన వారిని గుర్తించి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి నిందితులు ఎంతటి వారైనా ఏ స్థాయిలో ఉన్న శిక్షించాలని అలాగే వాళ్ళ వెనక ఉండి నడిపిస్తున్న నాయకులపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మరణించిన బాధిత కుటుంబానికి పక్క ఇల్లు, తో పాటుగా 25 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని మంత్రి ధనసరి అనసూయ ని మంత్రి పదవి నుండి బర్తే అప్ చేయాలని బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గడదాసు సునీల్ కుమార్, తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, ఎండి ఖాజా పాషా, దన్నపునేని కిరణ్, సప్పిడి రామ్ నరసయ్య, గండేపల్లి నర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, తురం పద్మ, వావిలాల ముత్తయ్య, దేపాక శ్రీరామ్, మెరుగు వెంకటేశ్వర్లు, బాసాని శేఖర్, పర్వతాల ఎల్లయ్య, వావిలాల రామ్ నర్సయ్య, తాళ్ల పెల్లి మోహన్, బట్టు రమేష్, నూతి రమేష్, వావిలాల కిషోర్, చందా లక్ష్మీనారాయణ, ఈసం స్వరూప పాల్గొన్నారు.

# పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాలుగోన్నారు

- పర్వతగిరి మండల ఇంచార్జి జోరిక రమేష్, మాజీ కార్పొరేటర్ -పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు
- స్థానిక సర్పంచ్ ఎంపిటిసిల ఎన్నికల్లో సత్తా చాటాలి









**పర్వతగిరి,జులై03(జనంసాక్షి):** పర్వతగిరి మండలంలో మాజీ మంత్రివ ర్యులు ఎర్రబెల్లి దయాకర్రావు ఆదేశాల మేరకు కొంకపాక, చౌటపల్లి, అన్నారం, మాల్యా తండా ఎంపిటిసి పరిధిలో మూడేత్తుల తండా, హ్యాట్య తండా , రావూరు, దుపతండా, పెద్ద తండా, ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పర్వతగిరి ఎన్నికల ఇంచార్జ్ జోరిక రమేష్, పర్వతగిరి సొసైటీ అధ్యక్షులు మనోజ్ కుమార్, ,మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, చౌటపల్లి క్లస్టర్ ఇంచార్జి బుద్దే వెంకన్న,, మాజీ జడ్పీటీసీ లునవత్ పంతులు, చిన్నపాక శ్రీనివాస్ మండల ఎన్నికల ఇంచార్జిలు, హరికృష్ణ, ఆధామ్,సుభష్, మధుకర్, గంధం బాలరాజు, చింతల శ్రీనివాస్ భానోత్ వెంకన్న, బాబు, పిట్టల రాజు, భాస్కర్, బాల్లే వెంకట్రాజు ,హాజరైనారు. మండల ఎన్నికల ఇంచార్జి జోరిక రమేష్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,మాట్లాడుతూ.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సుమారు రెండు సంవత్సరాలైనా ఎలాంటి అభివృద్ధి చేయలేదని గ్రామాల్లో బి ఆర్ ఎస్,కేసీఆర్ గారు చేసిన అభివృద్ధి మాత్రమే కనబడుతుందని.ఈ సందర్భంగా అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నాడు,పరిపాలన చేతగాక ప్రతిపక్షల పై చౌకబార్ మాటలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పరువు తీస్తున్నాడు అన్నారు.మీ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజలతో చర్చించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇస్తా నన్న మహిళా భృతి 2,500 ఎందు కు ఇవ్వలేదు...? కాంగ్రెస్ ఇస్తానన్నా నాలుగు వేల వృద్ధాప్య పెంచిన ఎందు కు ఇవ్వలేదు...? కాంగ్రెస్ ఇస్తానన్న మూడువేల నిరుద్యోగుల భృతి ఇవ్వలేద ని, ప్రతి ఆడబిడ్డకు ఎలక్ట్రిక్ స్కూటీ, కల్యాణ లక్ష్మి లో తులం బంగారం ఎందుకు ఇస్తలేరు... దళిత బంధు 10 లక్షలు కాదు 12 లక్షలు ఇస్తాం అన్నా సన్నాసులు ఎందుకు ఇస్తలేరు...?? రైతు భరోసా 16,000 ఇస్తాం అని చెప్పి 12,000 ఇస్తున్న అసమర్థత కాంగ్రెస్ మీద చర్చ ప్రజలతో జరగాలి...!! కౌలు రైతుకు రైతు భరోసా ఇస్తాం అని ఎందుకు ఇవ్వలేదు...? ఒక సంవత్సరం లోపు రెండు లక్షల ఉద్యోగులు భర్తీ చేస్తామని చెప్పి చేయలేదు...? జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్ ఇవ్వలేదని, ఆటో అన్నలకి ఇస్తానన్న 10,000 ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ మాజీ సీఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, మీ గ్రామాలలో ప్రజలకు చెప్పి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేయాలని కోరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, ముఖ్య కార్యకర్తలు, కరిమిళ్ల మోహన్ రావు, గోపగాని రాజు, వర్కల రమేష్, రాజశేఖర్, దేవీలాల్, మట్టపెల్లి వంశీ, చిన్న మాధవరావు, తిరుపతి, కిషన్, కిషోర్, రవి, భూక్యా రవి, మూడు రవి, అన్నమయ్య, దశరత్, షబ్బీర్, యాకయ్య, మదన్ మోహన్, గణేష్, నరేష్,లక్ష్మినారాయణ,ముఖ్య కార్యకర్తలు పాలుగోన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం చేయండి

- సిపిఐ పిలుపు




**బెల్లంపల్లి, జులై 3,(జనంసాక్షి):** ఈనెల 9న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయ వంతం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం బెల్లంపల్లి పట్టణం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చిప్ప నర్సయ్య, పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి మాట్లాడుతూ ఈనెల 9న కార్మిక సంఘా లు తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను కాలరాస్తూ, బడా పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేస్తూ వాళ్ల మెప్పు పొందడానికి 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు కోడులను తీసుకువచ్చి కార్మికులలో కార్మిక కుటుంబాలలో అశాంతిని సృష్టించిందని అన్నారు. దీనికి వ్యతిరేకంగా భారతదేశంలోని అన్ని రంగాలలో కార్మికులు ఉద్యోగులు సమ్మెలో భాగస్వాములై సమ్మెను విజయవంతం చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు కోడులను ఉపసంహరించుకొని, 44 కార్మిక చట్టాలనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, పట్టణ కార్యవర్గ సభ్యులు రత్నం రాజం, బొంకూరు రామచందర్, శనిగారపు రాజేందర్, నాయకులు ఇనుముల రాజమల్లు, గుండా శంకరయ్య పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా

# గంగపుత్రుల ముత్యాల ఊళ్లే పోచమ్మ వార్షికోత్సవం



**ఖానాపూర్ రూరల్ 3 జులై (జనంసాక్షి):** ఖానాపూర్ పట్టణం లోని శ్రీరాం నగర్ లో గల అతి పురాతనమైన ముత్యాల ఊళ్లే పోచమ్మ వార్షికోత్సవం వేడుకలు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు గురువారం ఆలయం లో గణపతి పూజ తో ప్రారంభించి మహిళలతో పెద్ద ఎత్తున గోదావరి నది నీటితో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు .అనంతరం సాయంత్రం గంగపుత్రుల ఆధ్వర్యంలో బోనాలతో, గోళ్లేలతో పోతారాజుల చే ఊరేగింపు,కళాకారుల తో పోచమ్మ కథ కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం పోచమ్మకు భక్తులు మొక్కులు చెలించనున్నట్లు ఆలయ, గంగపుత్రు సంఘం తెలిపారు.గంగపుత్ర సంఘం, పాల్గొన్నారు.

# ఆకస్మిక ద్విచక్ర వాహన తనిఖీ

- సిఐ దేవేందర్ రావు

**చెన్నూర్,జులై,3 (జనంసాక్షి):** పట్టణంలో గురువారం కొత్త బస్టాండ్లో సిఐ దేవేందర్ రావు ఆకస్మిక ద్విచక్ర వాహన తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనానికి సంబంధించి నెంబర్ ప్లేట్ వాహన పత్రాలు ఓవర్ స్పీడ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన వాహనాలను సీట్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనానికి సంబంధించి నెంబర్ ప్లేట్ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, వానని నడిపే సమయంలో మద్యం సేవించకూడదని ఓవర్ స్పీడ్ వెళ్లకూడదని, ఒకవేళ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ తనిఖీ లో ఎస్ఐ సుబ్బారావు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత

**శాయంపేట, జూన్ 3 (జనంసాక్షి):** శాయంపేట ఎస్సై పరమేశ్వర్ తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా నేరేడుపల్లి గ్రామస్తుడు అయిన ముక్క సుదర్శన్ యొక్క కిరణం షాపులో ప్రభుత్వ నిషేధిత టోబాకో పాకెట్లు అమ్ముతున్నారనే సమాచారం రాగ వెంటనే నేరేడుపల్లి గ్రామంలోని సుదర్శన్ కిరాణం షాపులో తనిఖీ చేయగా అక్కడ ప్రభుత్వ నిషేధిత టోబాకో ప్యాకెట్లు లభించాయని వాటి విలువ 2282/- ఉంటుందని తెలిపారు. టొబాకో ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది, ఎవరైనా ప్రభుత్వనిషేదించిన గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని శాయంపేట ఎస్సై పరమేశ్వర్ ఈ సందర్బంగా తెలియజేసారు.

# ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

**చెన్నారావుపేట, జూలై 3 (జనంసాక్షి):** ఐదుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి గురువారం తెలిపారు. మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో గ్రామ శివారులో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద నరిశెట్టి సతీష్, మహమ్మద్ యాకూబ్ పాషా, పుట్టి గోపి, మంద వెంకన్న, మహమ్మద్ పాషా లు ఐదుగురు పేకాట ఆడుతుండగా నమ్మదగిన వ్యక్తుల సమాచారం మేరకు పేకాట స్థావరం పై దాడి చేసి వారిని పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద 52 పేక ముక్కలు, రూ.2 వేల 100 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.